కథ

# ఫోన్ మోగింది!

**కొమ్మిడి మత్స్యేంద్రరెడ్డి**



ఆ రోజు ఆరుగంటల నేరుగా ఆఫీసు నుండి వచ్చేసి, కాగితాలు ముందరేసుకునే సరికి చాలా ఆశ్చర్యపోయి ది నా అర్ధాంగి.

ఎందుకంటే, తొమ్మిది గంటలలో నేను యిల్లు చేరడమన్నది ఈ మధ్యకాలంలో దాదాపు జ లేదు. పైగా కాగితాల కట్ట బయటకు తీయడమన్నది అస లేదు.

ఇప్పుడైనా మరి, కారణమంటు వుందా అంటే, అది కూడా లేదు. చాలారోజుల తర్వాత మళ్ళీ రాయాలనిపించింది. అంతే!

అందుకే, వచ్చీరాగానే యా ట్రే, సిగరెట్ పెట్టె, ఫ్లాస్కులో కాఫీ తదితర సరంజామ ంతా సిద్ధం చేసుకుని కుర్చీలో వాలిపోయాను. చెట్టుకొకటి, ుట్టకొకటన్నట్టు చెల్లాచెదురుగా వున్న భావజాలాన్ని ఒక చో కి చేర్చి, కూర్చే ప్రయాసలో తలమునకలయి వున్నప్పుడు, దిగో! అప్పుడు వులిక్కిపడవలసి వచ్చింది పక్కనే వున్న టెలి ోను మోతకు.

''సీతాపతిని అర్జంటుగా పిల ండీ..'' అని వినిపించింది.

''ఇది సీతాపతిగారి యిల్లు కాద డీ! రాంగ్‌నంబరు చేశారులా వుంది..'' వివరిస్తూంటే, ''ఇ ఫలానా నెంబరేగా..'' అంటూ అడ్డగించిందా కంఠం మధ ోనే.

''కరక్టేకానీ, ఇది వారి యిల్లు క వే..'' అన్నాను.

ఫోను చప్పుడుకు పక్కకు చేరి భార్య గుసగుసగా చెప్పింది, సీతాపతిగారంటే పక్కవా వాళ్ళని.

''కాస్త అర్జంటుగా పిలవండి సార్! ఇక్కడ కాల్స్ తాలూకు కౌంటు పెరిగిపోతు ు..'' అభ్యర్ధన కాదది, హెచ్చరిక!

''చూడు బాబూ! పక్కింటి, ఎ ురింటి శాల్తీలకు కబుర్లు పెట్టడానికి ఇక్కడ నాక నౌఖర్లంటూ ఎవరూ లేరు. పిలవడం కుదరదు '' ''అర్జంటండీ! కాకపోతే మేం మాత్రం దుకు ఫోన్ చేస్తాం'' తిరిగి అదే స్వరం.

''చెప్పానుగా, కుదరదని!'' చ్చితంగా చెప్పేసి లైన్ కట్ చేయబోయేంతలో, మళ్ళీ విని ించింది.

''ఇది వరకు ఎన్నోసార్లు చేశ ండీ! ప్రతిసారీ లేడీస్ ఎవరో, వెంటనే పిలిచేవాళ్ళు. ఇప్ప ు మీరేంటీ..''

''అయ్యో! ఆ లేడీస్ ఎవరో కా ు, నా భార్యే! ఇదివరకు వెంటనే పిలిచి, ఘోరమైన తప్పుచే ందుకు, ఆవిడ తరపున నేను క్షమాపణ చెప్పుకుంటున్నాను. ురేనా'' అంటూ టక్కున రిసీవరు వదిలేశాను. కొద్ది సెకండ్లకే మళ్ళీ మోగింది.

అదేపనిగా రింగవుతూంటే, ంటింట్లోంచి గబగబా వచ్చింధి శ్రీమతి, ''ఎత్తరేమిటండీ. ' అంటూ.

''వద్దు! వాడే అయ్యుంటాడు '' చిరాగ్గా అన్నాను.

''అయ్యో! ఈరోజు అమ్మా ఫోను వస్తుందండీ!'' కంగారుగా చెప్తూంటే వెంటనే నాలుక్కరుచుకోవలసి వచ్చింది. ఉన్న ఒక్కగానొక్క కూతు ు, బెంగుళూరులో మెడిసిన్ చదువుతూంది. వారానికొక్కసా ైనా ఖచ్చితంగా మాట్లాడాలని మేం పెట్టుకున్న రూలు. లే ంటే భార్య పడే ఆరాటం అంతా, యింతా కాదు. పైకి చెప కున్నా, నాకూ గుబులే! అసలు ఫోను పెట్టుకున్నదే అమ్మా ుకోసం.

ఆలస్యం చేయకుండా, వెంట ఎత్తానిక.

''అదేంటిసార్, అర్జంటని చెప్తూంటే..''

అమ్మాయి గొంతు ఎక్స్‌పెక్ట్ చేస్తుంటే, మళ్ళీ ఇంద కటి కంఠమే ఖంగుమనడంతో, నిరాశలోంచి పుట్టు చ్చిన అసహనం నషాళానికంటింది.

''ఒకసారి చెప్పానా, కుదరదని? మేము ఫోను పెట్టుకున్నది అర్ధరాత్రీ, అపరాత్రీ ఇరుగూ పొరుగులను పిలవడానిక్కాద . పెట్టేయ్..'' కస్సుమన్నాను అప్రయత్నంగానే.

దాంతో అవతలివాడికీ ో పం వచ్చినట్టుంది. ''నైబర్సన్నప్పుడు ఈ మాత్రం కూడా చేయకుంటే, ఇంకెందుకండీ? అర్జంటు కాకపోతే, ఫోన్లు చే ుడం మాకేమన్నా సరదా అనుకున్నావా'' అంటూ, ఏకవ చ ంలోకి దిగిపోవడంతో, ఇక ఎటూ పాలుపోలేదు. పెట్టెద్దామంటేనేమో, మళ్ళీ రింగయినప్పుడు తీయక తప్పదు. ె కుంటే అమ్మాయి కాల్ మిస్సవుతుంది. అందుకే, అదేదో అప్పటికప్పుడే తేల్చుకోవాలనిపించింది.

''చూడు బాబూ! ఈ ఫోన్ బెడ్రూంలో వుంది. బయటివా ళ్ళు వచ్చి మాట్లాడినంతసేపూ, నేనూ, నా భార్యా గుమ్మం ము ందర వెయిట్ చేయాల్సి వుంటుంది. అందువల్ల, ఇప్పుడే కా ు, ఇలా పిలవడమన్నది ఇంకెప్పుడు కూడా కుదరదు. ద యచేసి, ఫ్యూచర్‌లో మళ్ళీ ట్రై చెయ్యకు. ఇదేమాట మీ ఫ్రెండు సీతాపతిగారికి కూడా చెప్పెయ్..'' ఓపిగ్గా నా యిబ్బందిని ఏకరువు పెట్టాను.

ఇక లాభం లేదనుకున్నాడేమో, బూతుపురాణం విప్పాడవతలివాడు. అప్పుడిక నేనే ఫోన్ పెట్టెయ్యక తప్ప లేదు.

ఈ తతంగం పూర్తయ్యేసరికి, మూడంతా చెల్లాచెదురయ్యింది.

''పక్కవాటావాళ్ళు ఏమనుకుంటారోనండీ..'' టీ అందిస్తూ భార్య గొణుగుతూంటే, మళ్ళీ చిర్రెత్తుకొచ్చింది.

''అసలిదంతా నీ వల్లే! ఇలాంటి వెధవ ఫార్మాలిటీస్‌ను మొదట్లోనే తృంచేయాలి..''

''అది కాదండీ! అర్జంటంటే..''

''మధ్య తరగతి వెధవ బ్రతుకుల్లో అర్జంటనే పదం కాగడా పెట్టి వెదికినా కనిపించదన్న సత్యాన్ని బాగా వంటబట్టించుకో! మనం చేసే వుద్యోగాలకు, మనకుండే పరిచయాల పరిధులకూ మామూలువే తప్ప ఇంపార్టెంటు సంఘటనలంటూ కలలో గూడా జరగవు'' ఆవేశంగా చెప్పుకుపోతుంటే, బయట తలుపు టకటకమంది.

''ఈ సమయంలో ఎవరబ్బా..'' సాలోచనగా అంటూనే వెళ్ళింది భార్య.

''ఫోను చేసుకోవాలండీ! మావారింకా రాలేదు. కాస్త మాట్లాడాలి'' ఎదురింటి చలపతిగారి భార్య.

సంభాషణ మళ్ళీ టెలిఫోనుకు సంబంధించి నదవడంతో అలర్టయ్యాను కూర్చున్న చోటే.

''మావారు బిజీగా రాసుకుంటున్నారండీ...'' నసిగింది భార్య.

''అదేంటమ్మా! అర్జంటుకాకపోతే, నేను మాత్రం ఈ టయింలో వచ్చేదాన్నా? ఇవ్వాళ మా మ్యారేజీ డే! మల్లెపూలూ, స్వీట్సూ తెమ్మని చెప్పాలి. అయినా, మ్యారేజీడే అంటే ఎంత యింపార్టెంటో మీకు మాత్రం తెలియదూ...''

మతిపోయినంత పనయ్యింది నాకు. ఇంతటి కాంప్లికేటెడ్ మనస్తత్వాలుంటాయంటే వింటూ గూడా నమ్మబుద్ధికాలేదు.

''అదికాదండీ..''

''అదిగో! మావారు మాటల్లోనే వచ్చేశారు. ఫోను చేసివుంటే, మళ్ళీ పరుగెత్తే బాధ తప్పేదిగా? ఇరుగూ, పొరుగన్నాక ఇలావుంటే ఎలా కుదుర్తుందీ? మాతో మాత్రం అవసరాలుండవా, య్యే..''

వచ్చీరాగానే, పరిస్థితిని ఆకళింపు చేసుకున్నట్టున్నాడు చలపతి. కంఠం కరుగ్గా వినిపించింది. ''మహ అయితే, రూపాయి లేదా రెండూ. ఆ మాత్రం దానికే ఇంత కక్కుర్తిపడడం ఛ! ఛ! అసలిలాంటివాళ్ళ పొరుగున వుండడమన్నది, మనం చేసుకున్న ఖర్మ! పద..పద!''

వాళ్ళు వెళ్ళింతర్వాతిక, గుడ్లనిండా నీళ్ళు గుక్కుకుని నీరసంగా వచ్చిన భార్యను చూస్తూనే రాసుకోవాలన్న ఉత్సాహం పూర్తిగా అడుగంటిపోయింది.

అయినప్పటికీ, నా ఈ అనుభవం ఏ ఒక్కరికైనా ఉపయోగపడకపోతుందా అన్న పిచ్చి ఆశతో కథ రాయడానికే ఉపక్రమించాను, బలవంతానైనా సరే! ★